నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం 02 ఫిబ్రవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు




# రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ -2 క్యాంప్.




**అల్లూరు మేజర్ న్యూస్:**-అల్లూరు మండలంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రత్యేక శిబిరంలా భాగంగా మండలంలోని వుడ్ హౌస్ పేట గ్రామంలో ప్రారంభ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అల్లూరు గవర్నమెంట్ వెటర్నిటీ డాక్టర్ ఎ. మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు కొనసాగించాలని తెలిపారు.రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ తరపున ఏడు రోజులు పాటు వుడ్ హౌస్ పేట గ్రామంలో ప్రజలతో మమేకమై సమస్యల పట్ల అవగాహన విద్యార్థుల చేత మరియు సిబ్బంది చేత ఈ గ్రామంలో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు , డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఓ పి.మల్లికార్జున రెడ్డి మరియు సిబ్బంది ఏం. సుధీర్ సింగ్, ఎస్. ఆనంద్ కుమార్, పీ. సురేష్ బాబు టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో రన్నర్స్ గా మన్నారుపోలూరు జట్టు.

**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి లో ఎస్ వి ఆర్ట్స్ కాలేజీ లో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి లో నిర్వహించిన క్రికెట్ పోటీలలో భాగంగా ఫైనల్స్ లో వేంకటగిరి జట్టుతో తలపడిన సూళ్లూరుపేట మన్నారుపోలూరు జట్టు ఘనవిజయం సాధించి ఫైనల్ కు చేరుకున్నారు. ఆ తరువాత ఫైనల్స్ లో తిరుపతి జట్టుతో తలపడగా స్వల్ప వికెట్ల తేడాతో సూళ్లూరుపేట జట్టు రన్నర్స్ గా మిగిలారు. సూళ్లూరుపేట మన్నారుపోలూరు జట్టుకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం చేతుల మీదగా మెడల్స్ మరియు కప్పును రన్నర్స్ గా అందుకున్నారు. ఈ సందర్భంగా మన్నారు పోలూరు జట్టు కనబరిచిన పోరాట పట్టిన ప్రతిభ పాటవాలను పలువురు అభినందించారు.



# వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగ జనరల్ సెక్రటరీగా భావన్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా స్థాయిలో వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు మొత్తం 17 కమిటీలకు గాను 436 మందికి వివిధ హోదాల్లో పదవులు కేటాయించారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా యువజన విభాగ కమిటీ జనరల్ సెక్రటరీగా మన పట్టణవాసి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కాళహస్తి భావన్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తన పైన ఎంతో నమ్మకంతో పదవి బాధ్యతను అప్పజెప్పిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. తన మీద ఉంచిన ఈ పదవీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని రాబోయే ఎన్నికల్లో కిలివేటి సంజీవయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని భావన్ తెలియజేశారు.

# భారీ నగదు పట్టివేత.

### 5,12,91,180 నగదు స్వాధీనం.

### ఆరుగురు ముద్దాయిలు అరెస్ట్.

**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** ఎలక్షన్ కోడ్ సమీపిస్తున్న తరుణంలోలో భాగంగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో గూడూరు రూరల్ సీఐ. గూడూరు వన్ టౌన్ సి గూడూరు రూరల్ ఎస్సై మరియు చిల్లకూరు ఎస్సైలు సిబ్బందితో కలిసి గురువారం వాహనాలను తనిఖీలు చేపట్టారు. నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైనఏర్పాట్లు చేస్తున్నారు. గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా చెక్ పోస్టులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లోపోలీసులు భారీగా నగదు పట్టుకున్నారు. ఐదు కోట్ల 12 లక్షల 91 వేల 180 రూపాయలను భారీ నగదును పోలీసులు సీజ్ చేశారు. ఆరుగురు ముద్దాయిలను అరెస్టుచేశారు.గురువారంగూడూరు పట్టణంలోని గూడూరు సర్కిల్ కార్యాలయంలో గురువారం గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వరగలి క్రాస్ రోడ్ వద్ద గూడూరు రూరల్ సీఐ ఎస్సై వారి సిబ్బందితో కలిసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మూడు కోట్ల 67 లక్షల 41 వేల 180 రూపాయలను నగదును స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గూడూరు రూరల్ పరిధిలోని చిలకలూరి బైపాస్ రోడ్ జంక్షన్ వరద గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ ఇబ్బందితో కలిసి 95 లక్షల 80 వేల రూపాయలను నగదును స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి



తీసుకున్నారు. గూడూరు వన్ టౌన్ పరిధిలో ముబారక్ బిర్యాని షాప్ వద్ద బిఎస్సార్ లాడ్జి ఎదురుగా గూడూరు వన్ టౌన్ సీఐ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి 50,00,000, నగదును స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు నగదును తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి అటుగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. ఆ సంచుల్లో ఐదు కోట్ల 12 లక్షల 91 వేల 150 రూపాయలను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి ఆ నగదును సీజ్ చేసేమని తెలిపారు . సందర్భంగా ఆయన గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి , గూడూరు వన్ టౌన్ సిఐ పాపారావు , రూరల్ ఎస్సై మనోజ్ కుమార్, చిల్లకూరు ఎస్సై అంజిరెడ్డి సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.**ఉదయగిరి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో నూతనంగా ఎంపికైన ఆయాలు కార్యకర్తలకు బాధ్యతగా విధులు నిర్వహించాలని సిడిపిఓ లావణ్య పేర్కొన్నారు. ఆమె గురువారం కొత్తగా ఎంపికైన ఇద్దరు కార్యకర్తలు,ముగ్గురు ఆయాల కు తన కార్యాలయంలో నియామక పత్రాలు అంద జేశారు. ఆయాలు కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. నిర్లక్ష్యం వహించరా దన్నారు.ద

### నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డిని సన్మానించిన వైసీపీ నేతలు



**(నాయుడుపేట) మేజర్ న్యూస్.**నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్ రెడ్డిని 14వార్డు కౌన్సిలర్ షబ్బీర్, వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి రాహుల్ బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ జనార్ధన్ రెడ్డికి కౌన్సిలర్ షబ్బీర్, వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్ శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాయుడుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నాయుడుపేటలో ప్రస్తుతం ఉన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకోని వచ్చారు.

### గ్రామ జల సంఘ కమిటీలు ఏర్పాటు చేయాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్.**జలజీవన్ మిషన్ కింద గ్రామ జల సంఘ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాద్ సూచించారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పొదుపు మహిళలు, సిబ్బందితో సమీక్షించారు. జలజీవన్ మిషన్ కింద పంచాయతీల్లో కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్తో పాటు తొమ్మిది పొదుపు సభ్యులు లతో సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బాజారంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు దుప్పట్లు పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం కోడివాక గ్రామంలో గురువారం కోట శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ కు చెందిన తరుణ్ క్రిష్ణ, రుక్మిణీ ప్రియ దంపతుల దాతృత్వంతో 30 మంది పేద వృద్ధులకు సేవా సమితి వారు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అల్లం రమణయ్య, పెళ్ళూరు కోటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి వెంకటరామిరెడ్డి, పన్నగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ గా కె సురేష్ బాబు



**పెళ్లకూరు మేజర్ న్యూస్**:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎన్నికల వాతావరణం దగ్గర పడుతుండడంతో రాష్ట్రములో ఎంతో మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తుంది.ఇందులో భాగంగా పెళ్లకూరు మండల నూతన ఎంపిడిఓ గా కె సురేష్ బాబు బాధ్యతలు చేపట్టారు.ఇతను జిల్లా లోని తొట్టంబేడు మండల ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తు బదిలీ పై ఇక్కడికి వచ్చారు.పెళ్లకూరు మండల ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న కె సురేష్ బాబు బదిలీ పై తొట్టంబేడు కి వెళ్లారు.

## దేశానికే అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు చంద్రబాబు: గణపర్తి కిషోర్ నాయుడు

### అరాచక వైకాపా ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలి.

### తాడిమేడు,రంగనాథపురం,నార్తువరత్తూరులలో నూతనోత్సాహంతో ఇంటింటికీ తేదేపా ప్రచారం.

### బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీకి అనూహ్య స్పందన,ఉరకలేసిన ఉత్సాహంతో తమ్ముళ్ల ప్రచారం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** అభివృద్ధే తారక మంత్రగా దేశానికి పరిచయం చేసిన మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడని ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అన్నారు.గురువారం చిట్టమూరు మండలంలోని తాడిమేడు,రంగనాథపురం,నార్తువరత్తూరు పంచాయతీల పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ-భవిష్యత్తు కార్యక్రమాలపై సుడిగాలి ప్రచారం నిర్వహించారు.స్థానికుల నుండి అనూహ్య స్పందన రావడంతో,ఉరకలేసిన ఉత్సాహంతో ప్రచారంలో జోరు పెంచారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడి,రామరాజ్య స్థాపనకు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కరపత్రాలను పంపిణీ చేసి,వైకాపా విధానాలను ఎండగట్టి,తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను గూర్చి వివరించారు.జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు చేసిన అన్యాయాలను వివరించారు. జయహో బీసీ,చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హొరెత్తించారు.2024 ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాల అండతో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని కోరారు.గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపించుకుని మంత్రిగా చూడాలన్న లక్ష్యంతో ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నామన్న ఆయన రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ముందుగా ఆయా గ్రామాల ఆలయాలలో పూజలు నిర్వహించిన మండల నాయకులకు స్థానిక నేతలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,తాడిమేడు సర్పంచ్ సుందరయ్య,మండల నాయకులు ఆరూరు గిరిబాబు నాయుడు,గుండుబోయిన కస్తూరయ్య,బసవిరెడ్డి కృష్ణారెడ్డి,చెంచు రామయ్య ఆచారి,డి వెంకటరమణ, కావలిరెడ్డి శివారెడ్డి,కల్లూరు మణి,అరిగెల వామన రావు,డివెంకటేశ్వర్లు,గణపతి,స్థానిక నాయకులు కోటి సుబ్రహ్మణ్యం,పి మణి,పి మధు,కిషోర్,వెంకట రమణయ్య, పరంధామయ్య, రవి.ఉదయ్, సిహెచ్ మురళీధర్ లతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అక్రమ మార్గాలలో బంగారు కొనుగోలు చేయు ముఠా పట్టివేత.

### - బంగారు నగల వర్తకులనుంచి నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో, పి ఎస్ ఆర్ బస్సు స్టాండ్ సమీపంలో వేకువ జామున మూడు గంటలకు ప్రభుత్వం కళ్ళు కప్పి అక్రమార్గాలలో బంగారు కొనుగోలు చేయుటకు, ప్రయాణికుల రూపంలో డబ్బు రవాణా చేస్తున్న బంగారు నగల వర్తకులను , పోలీసులు పట్టుకొని, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో నవాబ్ పేట సిఐ బాబీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఎస్సై శివ ప్రకాష్, సిబ్బంది సహాయంతో కలిసి ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో వారిని పట్టుకుని విచారించగా వారు బంగారుకొనుటకు తిరుపతి, కాళహస్తి, చెన్నై ప్రాంతాలకు వెళ్తున్నట్లు చెప్పారు. వారి వద్ద ఉన్న డబ్బుకు లెక్కలు చూపలేకపోయినందున, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున, ఎన్నికల విషయం దృష్టిలో ఉంచుకొని వారి వద్ద నుండి రూ .5,83,00,000 స్వాధీనం చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు. తదుపరి చర్య నిమిత్తం ఆదాయపన్ను అధికారులకు తెలియజేసి, నగదును వారికి అప్పగించబడును అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలోవెంకటాచలం సిఐ అంకమ్మరావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని, సిబ్బంది సహాయంతో కలిసి, వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద వారిని పట్టుకుని విచారించగా వారు బంగారుకొనుటకు పాండిచ్చేరి, చెన్నై షౌకర్ పేటకు ప్రాంతాలకు వెళ్తున్నట్లు చెప్పారు. వారి వద్ద ఉన్న డబ్బుకు లెక్కలు చూపలేకపోయినందున,వారి వద్ద నుండి రూ .1,40,50,000 స్వాధీనం చేసుకొని దర్యాప్తుజరుపుతున్నామన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని, జిల్లా ఎస్పీ అభినందించడమైనది.

# కంటైనర్ టెర్మినల్ మూసివేతకు ఆధారాలున్నాయి.

### నేలటూరులో...... మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 1( మేజర్ న్యూస్)** అదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ మూసివేతకు బలమైన సాక్ష్యాలు ఉన్నాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ చేశారు. గురువారం సాయంత్రం మండలంలోని నేలటూరు గ్రామ దళితవాడలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. మాజీ మంత్రికి గ్రామస్తులు స్వాగతం పలికారు. గ్రామ కమిటీ నాయకత్వం కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షణ చేసింది. మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తోటపల్లి గూడూరు పార్టీ అధ్యక్షులు సురేష్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు , మత్స్యకార కమిటీ విభాగం నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, రమణయ్య, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను మాజీ మంత్రి సోమిరెడ్డి గ్రామంలో పంచిపెట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పునరావాసం గృహాల నిర్మాణానికి నిధులు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ఆయన విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కంటైనర్ టెర్మినల్స్ తరలిస్తే నష్టపోతాము.

### బి జె పి మండల అధ్యక్షులు సంపత్ కుమార్.




**మత్తుకూరు ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్)** అదానీ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఇక్కడ ఉద్యోగస్తులు 1500 మంది నుండి 15000 వరకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను నష్టపోతారని బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఈ విషయంపై మాట్లాడారు .వేలాది మంది రైతులు భూములు ఇచ్చి నష్టపోయారని తెలిపారు. పోర్టు నందు బొగ్గు ఐరన్ గాలిలో కలుస్తుందని దీనివల్ల చుట్టుపక్కల గ్రామాలకు నష్టం వాటిల్లుతుందని మండల అధ్యక్షులు తెలిపారు. వంద మిలియన్ మెట్రిక్ టన్నులు వ్యాపారం చేస్తామని చెప్పుతున్నప్పటికీ కృష్ణపట్నం పోర్టులో నిల్వ ఉంచిన ఐరన్ ఓర్ వల్ల కొన్ని గ్రామాలు ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు కూడా గ్రామాలకు ఖర్చు చేయడం లేదు అని మండల అధ్యక్షుడు సంపత్ కుమార్ తెలిపారు. ఈ విషయం గురించి కేంద్రం ఎగుమతులు దిగుమతులు శాఖ మంత్రి ఫిష్ గోయల్ కి అర్జీ రూపేన తెలియజేశామని అన్నారు.

## వైసీపీ నాయకుడుజబ్బార్ ను పరామర్శించిన సమన్వయకర్త మేకపాటి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** పట్టణంలోని దిలావర్ బావి వీధికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ జబ్బార్ నుగురువారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు.జబ్బార్ ఇటీవల అనారోగ్యంతో ఉండి నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మేకపాటి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఆయన వెంటమండల వైఎస్సార్సీపీ కన్వీనర్ జి. ఓబుల్ రెడ్డి,జడ్పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఉదయగిరి మాజీ ఏఎంసి చైర్మన్ షేక్. ఆలీ అహ్మద్, నాయకులు మాట్ల లక్ష్మయ్య తదితరులున్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన నూతన కమీషనర్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆత్మకూరు మున్సిపాలిటికి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందచేశారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమానికి తమ పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని, తమ పూర్తి సహాయసహకారాలు ఉంటాయని, తాగునీరు, పారిశుధ్యం తదితర విషయాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ ఖాసీం తదితరులు ఉన్నారు.

## పగిలిన పైపులను పరిశీలించిన సి పి ఎం నాయకుడు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో టిడ్కో బిల్డింగుల వద్ద పైపులు పగిలి నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పట్టణ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు గురువారం పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయవలెనని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు డేవిడ్ రాజు తెలిపారు

## భువనేశ్వరి ని అభినందించిన "కిలారి "



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి నెల్లూరులో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు ఆమెను కలిసి పుష్పగుచ్చం అందచేశారు. నారా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసిన సందర్భంగా భరించలేక మృతి చెందినవారి కుటుంబాలను పరామసిస్తూ ఆ కుటుంబాలకు ఆర్థిక సాయమందిస్తూ అండగా నిలుస్తున్న భువనేశ్వరిని సుబ్రహ్మణ్యం నాయుడు అభినందించింది ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు రాజకీయ పరిణామాలను కూడా ఆయన వివరించారు.

# కనుపూరుపల్లిలో మేకపాటి విజయభవ యాత్ర





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** విజయీభవ యాత్రలో భాగంగా గురువారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు మండలం కనుపూరు పల్లి గ్రామంలో పర్యటించారు. ఆయనకు వైసిపీ నాయకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు అభివాదం చేస్తూ అందరినీ పలకరిస్తూ పర్యటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అన్ని పథకాలు అందుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ జగనన్నను ఆశీర్వదించాలని, ముఖ్యమంత్రిని చేసి మరిన్ని ప్రయోజనాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు, ఆత్మకూరు మున్సిపల్ జె సి ఎస్ కన్వీనర్,వైసిపి నాయకులు,ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య,శ్రీ వేంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం డి డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ , గ్రామ సర్పంచ్ రాచగొర్ల ఆది లక్ష్మమ్మ , ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి , ఆత్మకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి , వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి , రాచగొర్ల శంకరయ్య, గుండుబోయిన వెంకట రత్నం, కుంకాల పార్థ సారథి, కుంకాల పెంచల నరసింహ, రాచగొర్ల పెంచలయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, పోడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా, మొలబంటీ రాజశేఖర్, అబ్దుల్లా, తోడేటి మణి, పూసల వెంకట రమణయ్య, రహీమ్, కటారి రమణయ్య, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నేలటూరి వెంకటయ్య, గంగాధర్ రెడ్డి, ఆవుల రవీంద్ర, గుండుబొయిన మస్తానయ్య, తోట శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గా ఫజులుల్లా





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గా షేక్ ఫజులుల్లా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమీషనర్ గా పనిచేస్తున్న బి. నాగేశ్వరరావు గుంటూరు జిల్లా దాచేపల్లికి బదిలీ కాగా ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కమీషనర్ గా పనిచేస్తున్న ఫజులుల్లాను ఇక్కడకు నియమించారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించగా స్థానిక ఆర్ ఐ సయ్యద్ ఖాసీం, ఏ ఇ జూపల్లి ప్రసాద్, సిబ్బంది శాలువాలు, పూలమాలలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన కమీషనర్ ఫజులుల్లా మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా తాను ఇక్కడ కమీషనర్ గా నియమించబడ్డానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, తమ సిబ్బంది సమిష్టి సహకారంతో ఆత్మకూరు మున్సిపాలిటీని మంచి పట్టణంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ అన్ని విభాగాల సిబ్బంది తో సమావేశమై అన్ని అంశాలను తెలుసుకుంటానని, అధ్యయనం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి, పారిశుధ్య మెరుగుకు, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేందుకు శ్రద్ధతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఫజులుల్లా వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బదిలీ అయిన కమీషనర్ బి. నాగేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశలపల్లకిలో ఆత్మకూరు సుందరీకరణ

### కాగితాలకే పరిమితమైన ప్రతిపాదన



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో సుందరీకరణ ఆశలపల్లకిలో కొట్టుమిట్టాడుతోంది. సుందరీకరణ పేరుతో మంత్రి మేకపాటి గౌతంరెడ్డి కలలు గన్న ఊహాచిత్రాల ప్రతిపాదనలు ఆయన మృతితో కాగితాలకే పరిమితయ్యాయి. ఈ ప్రతిపాదనలకు నిధులు మంజూరై అమలుకు నోచుకుంటాయా లేదా అనేది ప్రశ్నార్థకమైంది. ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి హయాంలో మున్సిపాలిటీలో పెద్దగా అబివృద్ధి జరగకపోగా రెండేళ్ళక్రితం అనేక ప్రణాళికలు రూపొందించారని, త్వరలో కార్యరూపం దాల్చుతాయని చెబుతున్న తరుణంలో ఆయన గుండెపోటుకు గురై హఠాన్మరణం పొందారు. గత ప్రభుత్వ హయాంలో ఆత్మకూరు శివార్లలోని బట్టేపాడు మార్గంలోని వాటర్‌ప్లాంటు సమీపంలో ఖాళీస్థలంలో పార్కు నిర్మించే కోటి రూపాయలు మంజూరు చేయడంతోపాటు పనులు కూడా ప్రారంభించి చుట్టూరా కొంత ప్రహరీగోడ నిర్మించి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. ఇక ఆపార్కు పనులకు అతీగతీ లేదని భావిస్తున్న తరుణంలో గత మేనెలలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య,జౌళి,నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అధికారులతో చర్చించారు. ఆత్మకూరులోని రవితేజ కళ్యాణమండపం వద్దనుండి సత్రంసెంటరు, పంటవీధిలమీదుగా బట్టేపాడు రోడ్డుమీదుగా ఆత్మకూరు ఎల్ఆర్‌పల్లిలో కలిసేలా ఔటర్‌రింగ్ రోడ్డు, వాటర్‌ప్లాంటు వద్ద పార్కు నిర్మాణం, చెరువు వద్ద మినీట్యాంక్‌బండ్‌ల నిర్మాణాలకు మంత్రి ప్రతిపాదించడం, ఆయన నేరుగా ఈ ప్రాంతాలను పరిశీలించడం, తదుపరి పలువురు రాష్ట్ర, జిల్లా అధికారులు పరిశీలించి ప్రతిపాదనలను సిద్ధంచేసేందుకు పూనుకోవడం తెల్సిందే. ఈ పనులకు సంబంధించి అధికారులు ఊహాచిత్రాలను రూపొందించారు. వాటిని మంత్రి గౌతంరెడ్డి పరిశీలించారు. పార్కు, ట్యాంక్‌బండ్, ఔటర్‌రింగ్‌రోడ్డు, ఆత్మకూరు సుందరీకరణ కార్యక్రమాలు ఆరునెలల్లోగా పూర్తిచేయాల్సి ఉందని, ఆత్మకూరులో ఈ కార్యక్రమాల నిర్మాణాలకు 5కోట్లు రూపాయలు, నియోజకవర్గానికి 10కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని గౌతంరెడ్డి పేర్కొన్నారు. పార్కు, ట్యాంక్‌బండ్‌ల వద్ద అన్నీ సౌకర్యాలతో, నీడనిచ్చే,.పండ్లనిచ్చే మొక్కలు నాటి పెంచాలని, ఆకర్షణీయంగా రూపొందించాలని, వాకింగ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఊహాచిత్రాలను ఆయన పరిశీలించి స్వల్ప మార్పులకోసం సూచనలుకూడా చేశారు. ఆరునెలల్లోనే పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించినా నిధులు మంజూరు కాలేదు. అయితే మంత్రి గౌతంరెడ్డి హఠాన్మరణంతో ఈప్రతిపాదనలు ఇక కార్యరూపం దాల్చుతాయా అనే సందేహం పలువురిలో నెలకొంది. నిధుల మంజూరుకు ఎవరు చర్యలు తీసుకుంటారు, ఆయన స్థానంలో వారసులు ఎవరు, అనే చర్చలు సాగుతుండగా మంత్రి మరణంతో ఈపనులు అటకెక్కుతాయా అనే సందేహం కూడా వ్యక్తమవుతుండగా ఆయన వారసుడుగా ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా ఉప ఎన్నికల్లో విజయం సాధించారు. ఏడాదిన్నరయినా సుదరీకరణకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకాలేదు. దివంగత గౌతంరెడ్డి ఆశయసాధనలో భాగంగా ఆత్మకూరు సుందరీకరణ కార్యక్రమంకు నిధులు సాధించి అమలుచేయించాలన్న ఆకాంక్ష మాత్రం సర్వత్రా వ్యక్తమవుతోంది. మరో రెండునెలల్లోనే ఎన్నికలు రానుండడంతో ఇక ఈ ప్రాజెక్టు పనులు జరిగేలా లేవని సర్వత్రా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మన్నవ ఆశ్రిత చౌదరి జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణి.



కావలి మేజర్ న్యూస్:కావలి పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు మనవ రవిచంద్ర మనవరాలి జన్మదిన సందర్భంగా కావలి ట్రంక్ రోడ్డులో ఉన్న ఫర్నిచర్ దుకాణం ముందు పేదలకు అన్నదానము మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి సంవత్సరం కూడా వారి మనవడు మనవరాలు పుట్టినరోజు ఇలా పేదల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర తెలిపారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మన్నవ అశ్రితను ఆశీర్వదించారు.

## ఆదరణ కూడికలో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి.



కావలి మేజర్ న్యూస్: కావలి నియోజకవర్గం అల్లూరు మండలం లో ఐ న్యూస్ లో పనిచేస్తున్న జనార్ధన్ తల్లి ఇటీవల మరణించారు.ఆమె ఆదరణ కూడికకు గురువారం కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటిగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూడికలో పాల్గొన్నారు.

## రంగా విగ్రహ ప్రతిష్ట కు జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో బుధవారం వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని స్థానిక ట్రంకు రోడ్లో డిఎస్పి ఆఫీస్ ఎదురుగా విగ్రహ ప్రతిష్టకు యుద్ధ ప్రాతిపదిక పైన జరుగుచున్న పనులను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల పట్ల ఆయనకున్న ఆధార అభిమానాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయినాయి. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రంగా విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్.నాగరాజు కు ఘన సన్మానం..



సంగం. మేజర్ న్యూస్. సంగం తహాసిల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ నాగరాజును సిబ్బంది ఘనంగా గురువారం సన్మానించారు . ఎన్నికల బదిలీలలో భాగంగా సంగం నుండి బాపట్ల కి బదిలీ అయిన సందర్భంగా ఆయన్ను కార్యాలయ సిబ్బంది,ప్రజలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంగం తహాసిల్దార్ గా ఆయన చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు . సందర్భంగా తహాశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ తాను పనిచేస్తున్న సమయంలో తనకు సహకరించిన సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు పండ్లు పంపిణీ చేసిన టూటౌన్ సీఐ శ్రీనివాసరావు.



కావలి మేజర్ న్యూస్:కావలి పట్టణంలో ఆటో డ్రైవర్లకు కావలి టూ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు గత వారం రోజుల నుంచి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు. గురువారంఅదే విధంగా అవగాహన కార్యక్రమాన్ని కావలి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. బస్టాండు దగ్గర ఉన్న ఆటో స్టాండ్ డ్రైవర్లను పిలిపించి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, కాకి చొక్కా తప్పక ధరించాలని మరియు ఆటోకు సంబంధించిన పత్రాలు కూడా ఆటోలో ఉండాలని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు కాకి డ్రెస్ ను ధరించి ఉండటంతో వారిని అభినందించి వారికి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఇదేవిధంగా ఉండాలని సూచనలు సలహాలు చేయడం జరిగింది. లేనిపక్షంలో భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టు టౌన్ ఎస్ఐ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!

నెల్లూరు,మేజర్‌న్యూస్:తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్గా రాణిస్తున్నజీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే!గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది.ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది. ఎవరీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడీలు మేఘన - మహేష్, శ్రీ సత్య- సంకేత్, మున్నా- హర్షల మరియు కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడీల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడీ షో రానున్న ఎపిసోడ్లకి ప్రతీకగా నిలిచాయి.ఇక, 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో




నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ భాగం కానున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ని చూసేందుకు మీరూ సిద్ధంకండి!

## మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ పై విజిలెన్స్ అధికారులు చర్య తీసుకోండి: బాపూజీ నగర్ వాసులు.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణము వెంగళరావు నగర్ లో ఉన్న బాపూజీ నగర్ లో మున్సిపల్ అధికారులు వర్షపు రీత్యా డ్రైనేజీ లేక అక్కడ ప్రజలు పడుతున్న అవస్థలపై డ్రైనేజీ మంజూరు చేశారు. అయితే 2022లో టెండర్లు పిలవడం వర్క్ మంజూరు చేయడం జరిగింది. అయితే ఇక్కడఅసంపూర్తిగా పనులుగా జరిగినందువల్ల కొందరికి ఆ ప్రాంతలో నివసిస్తున్న ప్రజలు వర్షం వచ్చినప్పుడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అన్ని అడ్డరోడ్లకు కాలువమీద కల్వర్టర్ నిర్మాణం జరిగింది. కానీ బాపూజీ నగర్ ఆరోవ అడ్డరోడ్డు దగ్గర మాత్రం డ్రైనేజీ కల్వర్టర్ అసంపూర్తిగానే నిలిచిపోయింది. ఎందుకో.. ఏమో.. దీనివలన అక్కడ ప్రజలు వర్షాలు పడినప్పుడు మరియు చీకటిలో రాకపోకలకు అనేక రకాలుగా ఇబ్బందులు గురవుతున్నారు. పనులు సంపూర్తిగా జరగకపోయినప్పటికీ అప్పటి మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లకు పూర్తిగా బిల్లు చెల్లించినట్లు సమాచారం. అయితే ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి మున్సిపల్ అధికారులకు సుమారు ఒకటిన్నర సంవత్సరము నుండి ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు పట్టినట్లుగా ఉంటున్నారు. అయితే కాంట్రాక్టర్ల మరియు మున్సిపల్ అధికారులకు జరిగిన లావాదేవుల ఒప్పందం తో డ్రైనేజీ నుంచి వచ్చు వాటర్ ఆ చివరిలో చేరి దోమలతో అంటు రోగాలు ప్రబలి అక్కడ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పరిస్థితిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాదానికి సిద్ధమయ్యారు. కాంట్రాక్టర్ కి పూర్తిగా బిల్లు చెల్లించటంపై "చీకటి ఒప్పందాలు" కుదుర్చుకొని బిల్లు చెల్లించడంపై పూర్తిగా బిల్లు చెల్లించడంపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కావలి పట్టణ ప్రజలు, బాపూజీ నగర్ వాసులు, ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రస్తుత మున్సిపల్ అధికారులను వివరణ కోరగా త్వరలోనే కాంట్రాక్టర్ చెప్పి పనులు పూర్తి చేస్తామని కాలయాపన చేస్తున్నారు.

# ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా నెల్లూరులో 'మోటో వాల్ట్' సూపర్ బైక్ షోరూమ్ ను ప్రారంభించింది

**మోటో వాల్ట్ భారతదేశపు ఏకైక బహుళ- బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీ**

**మోటో మోరిని, జెన్టెస్ మరియు QJ మోటార్తో పాటు మరిన్ని ప్రపంచ-స్థాయి బ్రాండ్లను మోటో వాల్ట్ అందిస్తోంది**

**మోటో వాల్ట్ షోరూమ్ లు ప్రత్యేకమైన దుస్తులు & ఉపకరణాలను కూడా ప్రదర్శిస్తాయి**



**నెల్లూరు,మేజర్‌న్యూస్::** ప్రీమియం మొబిలిటీ ఆఫర్ల స్పెక్ట్రమ్ను విస్తృతం చేయడానికి, అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రై.లి. Ltd. (AARI), మహావర్ గ్రూప్ కంపెనీ, నెల్లూరులో మల్టీ- బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీ అయిన మోటో వాల్ట్ తన సరికొత్త వెంచర్ను ప్రారంభించింది. ప్రతి కస్టమర్ అత్యుత్తమ సూపర్బైక్ అనుభవాన్ని కలిగి ఉండేలా భారతదేశం అంతటా బహుళ టచ్ పాయింట్లను ఏర్పాటు చేయాలనేది కంపెనీ లక్ష్యం.మోటో వాల్ట్ షోరూమ్ మెడికేవర్ హాస్పిటల్ ఎదురుగా అయోధ్య నగర్ ఎక్స్టెన్షన్, NH%16, పినాకిని అవెన్యూ నెల్లూరు లో ఉంది, ఇది Moto Morini, Zontes మరియు %క్యూజే% మోటార్ వంటి అంతర్జాతీయ బ్రాండ్ల నుండి ప్రపంచ శ్రేణి సూపర్ బైక్లను ప్రదర్శిస్తుంది. ఇంకా, %ూూ=×% తన బహుళ- బ్రాండ్ ఫ్రాంచైజీ ద్వారా మరిన్ని ప్రపంచ-స్థాయి బ్రాండ్లను పరిచయం చేయాలని యోచిస్తోంది. అవుట్లెట్లు ఎండ్-టు-ఎండ్ సేల్స్, సర్వీస్ మరియు స్పేర్ సపోర్ట్ను అందించేలా రూపొందించబడ్డాయి, అదే సమయంలో ప్రత్యేకమైన దుస్తులు మరియు ఉపకరణాలను కూడా ప్రదర్శిస్తాయి.ఈ సందర్భంగా శ్రీ వికాస్ జబఖ్, అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ. "ఆదిశ్వర్ ఆటో రైడ్ ఇండియాలో, మా కస్టమర్లతో సంబంధాల ద్వారా విలువలను సృష్టించడం మా ప్రధాన ప్రయత్నాలలో ఒకటి. ఈ దిశలో మా నిబద్ధతను మరింత బలోపేతం చేసేందుకు, నెల్లూరులో మోటో వాల్ట్ అనే మల్టీ- బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీన్ ప్రారంభించడం పట్ల మేము గర్విస్తున్నాము. ఈ ప్రయోగం మా గౌరవనీయమైన కస్టమర్లకు సమగ్రమైన ఉత్పత్తులు, విక్షయాలు మరియు సేవా మద్దతును విస్తరించాలనే మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది. భారతదేశం అంతటా మోటో వాల్ట్ షోరూమ్లలను ప్రారంభించడం వెనుక మా దృష్టి సూపర్బైక్ ఔత్సాహికులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్లు మరియు వారి విశిష్ట ఉత్పత్తులను అనుభవించేలా చూడడమే మా లక్ష్యం.

ఈ సందర్భంగా శ్రీ హరీష్ రావు, మోటో వాల్ట్ నెల్లూరు డీలర్ ప్రిన్సిపల్, కొత్త డీలర్షిప్ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, "మోటో వాల్ట్ ఇండియాతో అనుబంధించడం మాకు ఆనందంగా ఉంది. మా కస్టమర్-ఆధారిత విధానంతో, మోటో వాల్ట్ నెల్లూరులోని నిపుణులు అత్యుత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి కంపెనీచే ప్రపంచ ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందినందున మా కస్టమర్లందరికీ ఇబ్బంది లేని మరియు ప్రీమియం అమ్మకాలు మరియు సేవా అనుభవాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

మోటో వాల్ట్ భారతదేశం అంతటా వేగంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది మరియు సూపర్బైకింగ్ పట్ల అదే విధమైన అభిరుచితే భాగస్వాముల కోసం దూకుడుగా వెతుకుతోంది.

మోటో మోరిని శ్రేణిలో 650CC శ్రేణిలో 4 మోడల్స్ ఉన్నాయి, వటి ధరలు రూ.6,89,000 (ఎక్స్-షోరూమ్, ఇండియా), వీటిలో సీమెమో రెటో స్ట్రీట్ మరియు స్క్రాంబర్, X- కేప్ 650 మరియు X- కేప్ 650% ఉన్నాయి.

జేవైస్ ల శ్రేణి రూ. 2,79,000 (ఎక్స్-షోర్థూమ్, ఇండియా) నుండి ప్రారంభమవుతుంది. మరియు 350CC కేటగిరీలో 5 50 4 350%=, 350ఞ, GK350, 350ు 350T ADV.

MOTO VAULT

QJ% మోటార్ శ్రేణి ప్రారంభ ధర రూ.1,79,000 (ఎక్స్-షోరూమ్, ఇండియా) మరియు 250CC నుండి 400CC కేటగిరీలో 4 మోడళ్లను కలిగి ఉంది. వాటిలో SRC 250, SRC 500, SRV 300 మరియు SRK 400 ఉన్నాయి.

# బదిలీ తాసిల్దార్‌కు ఘనంగా సన్మానం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల తాసిల్దార్ గా పనిచేస్తున్న చొప్ప రవీంద్రబాబు బదిలీపై బాపట్ల జిల్లాకు వెళ్లారు ఈ సందర్భంగా గురువారం కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఆయన సేవలను కొనియాడారు రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాకు చెందిన తహసిల్దార్ ఇతర జిల్లా అయినా బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా తాసిల్దార్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పనిచేస్తూ తెలియని విషయాలపై ఉన్నత అధికారులను సంప్రదించి త్వరితగతిన పనులు చేయాలని తెలిపారు కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పించుకోకుండా వెంటనే వారి పనులను చేసి పంపాలని అప్పుడే మన పై వారి గౌరవం పెరుగుతుందని తెలిపారు తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కొంతమంది వీఆర్వోలను సున్నితంగా మందలించి పనులు చేయించడం జరిగిందన్నారు కేవలం విధి నిర్వహణలో భాగంగానే మందలించడం జరిగిందే కానీ తన వ్యక్తిగతంగా ఎలాంటి అభిప్రాయం లేదన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్



శ్రీనివాసులు ఆర్ ఐ సిరాజ్ సర్వేయర్ ఖాదర్ హుస్సేన్ వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది నాయకులు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాస్ రెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మోహన్ రెడ్డి బసవయ్య తదితరులు ఉన్నారు

# రఘురామ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్, అన్నపూర్ణ అపార్ట్మెంట్ దగ్గర, బంగారు భూమి డెవలపర్స్ చైర్మన్ పి.రఘురామ్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంగారు భూమి డెవలపర్స్ చైర్మన్ పి.రఘురామ్ మాట్లాడుతూ . నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారికి సరైన సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.రక్తదానం చేయండి ఒక నిండు ప్రాణాన్ని కాపాడండి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, భూపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## చేనేత కులాల విజయభేరిసభను విజయవంతం చేయండి..

## చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ..



**సంగం. మేజర్ న్యూస్.** నాలుగో తేదీ ఆదివారం నెల్లూరు డిజిపి కళ్యాణ మండపంలో జరిగే చేనేత కులాల విజయభేరి సభను విజయవంతం చేయాలని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగంలోని స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుదవరపు బాలాజీ చేనేత కార్మికుల తో సమావేశం నిర్వహించారు.4 వ తేది ఆదివారం నెల్లూరు డిజిపి కళ్యాణ మండపం లో జరిగే చేనేత కులాల విజయభేరీ సభను చేనేత కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.అనంతరం విజయభేరీ సభ కరపత్రాలు విడుదల చేశారు.పలువురు చేనేత కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికుల దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరారు.చేనేత వస్త్రాలకు విదేశీ మార్కెట్ ను ప్రభుత్వాల సాయం తో రాష్ట్రం లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక కమిటీ నాయకులు గోపాల్,సురేష్,మల్లికార్జున,సుబ్బారావు,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ లేఅవుట్ తనిఖీ..

## ట్రైన్ కలెక్టర్. సంజనా సిన్హ్



**సంగం.మేజర్ న్యూస్.** సంగం గురుకుల పాఠశాల ఎదురుగా 273 సర్వే నంబర్ లో ఉన్న ఓ ప్రైవేట్ లే ఔట్ ను ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా గురువారం పరిశీలించారు. లే ఔట్ పై ఇటీవల పిట్టు రేణుకా రెడ్డి అనే వ్యక్తి స్పందన లో ఫిర్యాదు చేశారు.స్పందన ఫిర్యాదు మేరకు ఆమె తనిఖీ చేసి లే ఔట్ కి సంబందించి రికార్డులు పరిశీలించారు.పూర్తి నివేదికను పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామం లో రేషన్ వాహనాన్ని తనిఖీ చేసి సరుకుల పంపిణీ తీరు గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, సర్వేయర్ శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బేరన్ దగ్ధం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం గుండి మండల గ్రామానికి చెందిన నిమ్మకంటి కొండ స్వామి కృష్ణయ్య కు చెందిన పొగాకు బేరన్ గురువారం దగ్ధమైంది సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వెళ్లి మంటలను అదుపు చేశారు ఈ సంఘటన వల్ల సుమారు నాలుగున్నర లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు పొగాకు క్యూరింగ్ సమయంలో ఈ ఆకులు రాలి పొగ గొట్టాలపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని వాటిని అదుపు చేసేందుకు కుదరకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు వారు రావడంతో మంటలను అదుపులోకి తెచ్చారు

# ఉదయగిరిలో నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన అబ్దుల్ అజీజ్





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం, కొమ్మి గ్రామానికి విచ్చేసిన నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి బొల్లినేని రామారావు తో కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు పనబాక లక్ష్మి, ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖరరెడ్డి, చెంచల్ బాబు యాదవ్, తాళ్లపాక అనురాధ, వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ కుటుంబానికి మూడు లక్షల నగదు అందించిన భువనేశ్వరి



**కొండాపురం మేజర్ న్యూస్:** కొండాపురం మండలం లోని గానుగపెంట గ్రామము నందు, నాడు 14.09.23న చంద్రబాబు గారి అక్రమ అరెస్ట్ సమయంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త మరియు చంద్రబాబు అభిమాని తాటిపర్తి సుధాకర్ తీవ్ర మనస్థాపానికి గురై, గుండె పోటుతో హఠాన్మరణం చెందిన విషయం తెలిసినదే.వారి కుటుంభాన్ని, నేడు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి విచ్చేసి పరామర్శించడంతోపాటు ఆర్థిక సహాయం అంధ చేసి, కుటుంభసభ్యులలో ఆత్మస్థర్యాన్ని నింపడం జరిగినది. కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ, అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగినది.అదే విధంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ సైతం, ఘటన జరిగిన వెంటనే తమకు అండగా ఉండటం, ఆర్థిక సహాయం చేసిన విషయాన్నీ భువనేశ్వరితో బాధిత కుటుంభం పంచుకోవడం జరిగినది. ఇలా నేడు స్వయానా నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి రావడం వారికి ఎంతో ధైర్యాన్ని కలిగించిందని తెలియచేసారు బాధిత కుటుంభసభ్యులు.

# నారాయణలో విద్యార్థులచే మాస్టర్ చెఫ్ పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక





**నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్:-** నాయుడుపేటలోని నారాయణ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు బుధవారం మాస్టర్ చెఫ్ అను కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సహకారంతో వివిధ రకాలైన ఆహార పదార్థాలను తయారు చేయడం జరిగినది ఈ ఆహార పదార్థాలను వివిధ రకాల ప్రాంతాలకు చెందిన ఆహార పదార్థాలు కూడా తయారు చేయడం జరిగింది వీటిలో శాఖాహారం మాంసాహారం తయారు చేయగా చూపర్లకు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ ఆహార పదార్థాలు చైనీస్, నార్త్ ఇండియా, సౌత్ ఇండియా, స్వీట్లు, మరియు పౌష్టిక ఆహారాలు తయారు చేయడం జరిగినది ఈ ఆహార పదార్థాలు అన్నిటిని కూడా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూసి విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను కటకం దీపిక ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఆమె మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు పలు వినూత్న కార్యక్రమాలు చేయడంలో ముందుంటారని నారాయణ సిబ్బందిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం గురవయ్య, క్లస్టర్ ప్రిన్సిపాల్ రియాజ్, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, కోఆర్డినేటర్ ప్రేస్కిల్లా, ఏవో గౌస్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ, షాహిన, వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల అధికారులను సన్మానించిన కమిషనర్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగర పాలక సంస్థ సిటీ నియోజకవర్గ ఏ.ఈ.ఆర్.ఓ లుగా విధులు నిర్వహించి ఎలక్షన్ నిబంధనలు ప్రకారం ఏ ఆర్ ఓ లు గా బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్తున్న అర్బన్ తహశీల్దార్ నిర్మలానంద బాబా, కలెక్టరేట్ లోని భూసేకరణ తహశీల్దార్ గా పని చేస్తున్న టి శ్రీనివాసులు వీరినీ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు. కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పై ఇరువురు ఏ.ఈ.ఆర్.ఓ ల సహకారంతో పారదర్శక విధానంలో నియోజకవర్గ తుది ఓటరు జాబితాను రూపొందించామని తెలిపారు. సిటీ నియోజకవర్గ స్థాయిలో ఉన్నత ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ స్టేట్ అవార్డును అందుకోవటం గర్వకారణమని, అందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మరో ఏ.ఈ.ఆర్.ఓ దేవీ కుమారీ, ఎన్నికల సిబ్బంది మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# 1వ డివిజన్ లో రూ. 6 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

### రూ.75 లక్షల నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఈ ప్రాంత అభివృద్ధికి మరో 35 లక్షల రూపాయల నిధులు మంజూరు - ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని ప్రాంతాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈప్రాంత నాయకుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చెప్పడం జరిగిందని లినెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్ఛార్జ్ అదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గురువారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి 1వ డివిజన్ నారాయణ రెడ్డిపేటలో 75 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ రెడ్డి పేట, కోడూరుపాడు గ్రామాల అభివృద్ధిలో స్థానిక నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, వాల్మేటి లక్ష్మీ నర్సారెడ్డిల సహకారంతో అనేక అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరో 35 లక్షల రూపాయల నిధులను అభివృద్ధి నిర్మాణ పనుల కోసం మంజూరు చేస్తున్నట్లు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారని, తద్వారా వచ్చే సంక్షేమ ఫలాలను కూడా మహిళల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, నూనె మల్లికార్జున యాదవ్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు వాల్మేటి సుధాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, నాగ శ్రీనివాసులు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, జీవి ప్రసాద్, మల్లు సుధాకర్ రెడ్డి, లంక రామ శివారెడ్డి, పాలకీర్తి రవికుమార్, తాళ్లూరు సురేష్ బాబు, దువ్వూరు భాస్కర్ రెడ్డి, దారా వంశీ, రొంపిచర్ల సుబ్బారెడ్డి, ఇక్బాల్ బాయ్, ఓ మురళి రెడ్డి, కొండేటి నరసింహా రావు, మైపాడు అల్లాబక్షు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాల సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీకే డబ్ల్యూ కాలేజీలో ఇ టెండర్లు.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో తుఫాను తాకిడికి గురై, నేలకొరిగిన టేకు, ఇతర చెట్లు అమ్మకం కొరకై అంచనా విలువ రూ. 1.25 లక్షలతో ఆన్లైన్ ద్వారా ఇ టెండర్లు కోరడమైనది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి మాట్లాడుతూ టెండర్ స్వీకరణ 02-02-2024 నుండి 17-02-2024 వరకు టెండర్లు అప్లికేషన్ ఉంటుంది. ఇతర వివరాలకై https://apeprocurement.gov.in వెబ్సైటు సంప్రదించగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 9948121701,9440090838 నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.